క్లుప్తంగా

31న వాహనాల వేలం

పుత్తూరు రూరల్: వివిధ కేసుల్లో సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలను ఈనెల 31న పుత్తూరు స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) కార్యాలయంలో బహిరంగ వేలం వేయనున్నట్లు సీఐ ఎస్.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10–30 గంటలకు వేలం ప్రారంభమవుతుందని, ఆసక్తి గల వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

సిబ్బంది బాధ్యతగా పని చేయాలి


రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీదేవి

గంగాధరనెల్లూరు: గ్రామసచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీఓ శ్రీదేవి సూచించారు. మండలంలోని నెల్లేపల్లి, వెజ్జుపల్లె, గ్రామ సచివాలయాలను శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. అనంతరం జగనన్న లేఔట్లను పరిశీలించారు. నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. వెజ్జుపల్లి ఎస్సీకాలనీ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని తెలిపారు.

గ్రూపులను ఏ గ్రేడ్‌కు తీసుకురావాలి


మాట్లాడుతున్న హేమాద్రి

పాలసముద్రం: సంఘమిత్రలు, వీఓ లీడర్లు బాధ్యతగా పనిచేసి గ్రూప్‌లను ఏగ్రేడ్‌కు తీసుకురావాలని ఐకేపీ ఏపీఎం పరీద్ మస్తాన్ తెలిపారు. శనివారం ఐకేపీ కార్యాలయంలో సూక్ష్మ ఆహార శుద్ధీకరణ ప్రోసెసింగ్ అధికారి హేమాద్రి(విజయవాడ) ఆధ్వర్యంలో బెల్లం తయారీపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ మండల పరిధిలో బెల్లం తయారీకి సీడ్ క్యాపిటల్ కింద ప్రభుత్వం లబ్ధిదారులకు రూ. 40 వేలు లెక్కన రుణాలు ఇచ్చిందని. వీటిని సద్వినియోగం చేసుకుంటే రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు వరకు కుటీర పరిశ్రమలకు రుణాలు ఇస్తుందన్నారు.

సారా ఊట ధ్వంసం



నగరి: వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 468 లీటర్ల సారాను నగరి పోలీసులు ధ్వంసం చేశారు. శనివారం సారా క్యాన్లను ఎవరికీ ఇబ్బంది కలుగకుండా నాగరాజకుప్పం రోడ్డులో కాళియమ్మ ఆలయం వెనుక వైపు ఉన్న అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ధ్వంసం చేశారు. ఎస్ఈబీ అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆయేషా బేగం, సీఐ శ్రీనివాసంతి, పోలీసులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



బైరెడ్డిపల్లె : మండలంలోని కడపనత్తం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బేస్ బాల్ టోర్నీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు నందగోపాల్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అండర్–14, 17 విభాగాల్లో పాఠశాల విద్యార్థినులు సుప్రియ, నందిని, మధుమతి పాల్గొననున్నట్లు వెల్లడించారు.

ఏపీపీటీడీ డైరీ ఆవిష్కరణ



చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలో శనివారం ఏపీపీటీడీ కార్యాలయ అధికారుల వెల్ఫేర్ అసోసియేషన్ డైరీని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసీ విజయానంద రెడ్డి ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం డైరీని సొంత ఖర్చులతో ప్రచురించి అందించడం అభినందనీయమన్నారు. అధికారులు షహజాద్, లక్ష్మీ ప్రసాద్, శివప్రసాద్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా ఈ క్రాప్ బుకింగ్

బుచ్చినాయుడుకండ్రిగ: తప్పులు లేకుండా ఈ–క్రాప్ బుకింగ్ చేయాలని మండల వ్యవసాయాధికారిణి భారతి తెలిపారు. ఆమె శనివారం వెస్టువరత్తూరు ఆర్బీకే సిబ్బందికి ఈ–క్రాప్ బుకింగ్‌పై అవగాహన కల్పించారు. ప్రతి రైతూ సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్ చేయాలని తెలిపారు. వైఎస్సార్‌సీపీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి రవిరెడ్డి, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సప్తాశ్వ రథమారూఢం..



పుత్తూరు సదాశివేశ్వరస్వామి ఆలయంలో.. పుత్తూరు గీతామందిరంలో..



నగరి: ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి,భూదేవి సమేత కరియమాణిక్య స్వామి, కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


అప్పలాయగుంటలో తిరుచ్చి వాహన సేవలో ప్రసన్న వెంకటేశ్వరస్వామి


కార్వేటినగరం: తిరుచ్చిపై వేణుగోపాలుని విహారం


జీడీనెల్లూరు: సూర్యప్రభ వాహనంపై లక్ష్మీనారాయణస్వామివారి ఊరేగింపు


జీడీనెల్లూరు: అశ్వవాహనంపై శ్రీవారికి పూజలు చేస్తున్న అర్చకులు

గంగాధరనెల్లూరు: వేపంజేరిలోని ప్రముఖ శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శనివారం రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. సప్త వాహనాలపై శ్రీలక్ష్మీనారాయణస్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. వేకువజామున సుప్రభాత సేవలో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేపట్టారు. అనంతరం అభిషేక పూజలు చేశారు. ఉదయం 7 గంటలకు సూర్యప్రభవాహనం, 9గంటలకు శేష వాహనం, 11 గంటలకు అశ్వవాహనం, ఒంటిగంటకు హంసవాహనం, 3గంటలకు గరుడ వాహనం, 5గంటలకు హనుమంతవాహనం, రాత్రి ఏడు గంటలకు చంద్రప్రభవాహనంపై బ్యాండు మేళాల నడుమ స్వామివారు గ్రామపురవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. మధ్యాహ్నం ఆలయ ధర్మకర్త శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఆలయ మేనేజర్ వెంకటేశులురెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

కార్వేటినగరం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. ఉభయ దేవేరులతో పాటు స్వామివారిని పట్టుపీతాంబరాలు, పరిమళభరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల మధ్య స్వామి, అమ్మవార్లను తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చి మేళతాళాలు, మంగళవాయి ద్యాల నడుమ అంగరంగ వైభవంగా పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు ఇంటింటి వద్ద కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 8.30 గంటలకు ఏకాంత సేవ నిర్వహించి స్వామివారిని పవళింప జేశారు. టీటీడీ సూపరింటెండెంట్ రమేష్‌బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబ్ గణేష్, అర్చకులు నారాయణదాసరి, గోపాలాచారి, కిరణ్ భట్టాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరులో..

పుత్తూరు రూరల్: పుత్తూరు పట్టణంలోని శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వరస్వామి ఆలయంలో కొలువైన సూర్య భగవానుడి ఉపాలయంలో రథసప్తమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక అలంకరణలు చేశారు. అర్చన పూజల అనంతరం హారతిలిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణంలోని శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేక, పూజలు నిర్వహించారు. సాయంత్రం గీతా పారాయణం, భజనలు చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు.

అప్పలాయగుంటలో..

వడమాలపేట: మండల పరిధిలోని అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా శనివారం ఉదయం తిరుచ్చి వాహనంపై స్వామివారు భక్తులకు కటాక్షించారు. శనివారం వేకువ జామున సుప్రభాతసేవతో స్వామి వారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో స్వామి వారు తిరుచ్చిపై మాడవీధుల్లో ఊరేగుతూ భక్తుల నీరాజనాలు అందుకొన్నారు. సాయంత్రం భక్తుల గోవింద నామస్మరణల నడుమ శ్రీపద్మావతీ, ఆండాల్ సమేతుడై స్వామివారికి ఊంజల సేవ జరిగింది. అనంతరం మాడ వీధుల్లో ఊరేగుతున్న స్వామి వారికి భక్తులు నారికేళ, కర్పూర నీరాజనాలు సమర్పించారు. సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

నగరి: పట్టణంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీకరియమాణిక్య స్వామి ఆలయంలో శనివారం రథసప్తమి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. కల్యాణోత్సవం కనులారా తిలకించి భక్తులు తన్మయులయ్యారు. ఉదయం అభిషేకం, తోమాల సేవ నిర్వహించారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత కరియమాణిక్యస్వామి ఉత్సవ మూర్తులకు తిరుమంజన సేవ నిర్వహించారు. సాయంత్రం కల్యాణోత్సవం జరిగింది, అమ్మవారి అక్షింతలు, మంగళసూత్రాలను భక్తులు ఆశీర్వదించగా అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. టీటీడీ అధికారులు సారె అందజేశారు. కళ్యాణోత్సవం సందర్భంగా అర్చకులు నిర్వహించిన ఆనంద నృత్యాలు, పూబంతుల ఆటలు భక్తులను ఆకట్టుకున్నాయి. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు పట్టువస్త్రం, రవిక అక్షింతలు, కంకణాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అక్షింతలు పంచిపెట్టారు. డిప్యూటీ ఈవో నాగరత్నమ్మ, ఆలయ సూపరింటెండెంట్ ఎం.రమేష్, ఆలయ అధికారి వెంకటరమణ, మణి గండన్, అర్చకులు నారాయణ భట్టాచార్యులు, టీటీడీ వేదపండితులు పాల్గొన్నారు.

వాహనాల వేలంతో రూ.1.76 లక్షల ఆదాయం


వేలం వేస్తున్న ఏఈఎస్ ఆయేషాబేగం

కార్వేటినగరం: ద్విచక్రవాహన వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.1.76 లక్షల ఆదాయం వచ్చినట్లు చిత్తూరు ఎస్ఈబీ ఏఈఎస్ ఆయేషాబేగం తెలిపారు. కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన 22 ద్విచక్ర వాహనాలను శనివారం ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వాహనాల వేలంతో రూ.లక్ష 76వేల 700 ఆదాయం వచ్చినట్లు వివరించారు. సీఐ నాగరాజు, ఎస్ఐలు జయశంకర్, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

కార్వేటినగరం: రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న పంచాయతీ ఈఓ పీఎస్ మణిని పంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రజాప్రతినిధులు, సిబ్బంది సన్మానించారు. సర్పంచ్ ధనుంజయవర్మ మాట్లాడుతూ ఈఓ సేవలను కొనియాడారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ విద్యావతి

పాలసముద్రం: జగనన్న కాలనీల్లో గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ విద్యావతి తెలిపారు. శనివారం హౌసింగ్ ఏఈ మధు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ యశ్వంత్ కలసి వెంగళరాజుకుప్పం పంచాయతీలోని జగనన్న కాలనీలో గృహనిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక, తక్కువ ధరకు సిమెంట్, సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి


సూచనలిస్తున్న కమిషనర్ కేఎల్ఎన్‌రెడ్డి

పుత్తూరు రూరల్: పట్టణంలోని నందిమంగళం, కల్యాణపురం లేఅవుట్స్‌లో జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్‌రెడ్డి సూచించారు. శనివారం లేఅవుట్స్‌లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఉగాది నాటికి గృహ ప్రవేశాలు చేసే విధంగా త్వరతగతిన పనులు పూర్తి చేయించాలని సచివాలయ సిబ్బంది ఆదేశించారు. అనంతరం 1వ వార్డు పాతపల్లూరు, కట్టకిందరామకృష్ణాపురం గ్రామాలకు వెళ్లే దారిలో పెరిగిపోయిన ముళ్ల పొదల తొలగింపు పనులను పరిశీలించారు. పుత్తూరు పట్టణ శ్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

ప్రణాళికాబద్ధంగా ప్లాస్టిక్ నిషేధం


వెంకట్రామిరెడ్డి

నగరి: ప్లాస్టిక్ నిషేధానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నుంచే పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఫ్లెక్సీలను తొలగించామన్నారు. నిబంధనల మేరకు 120 మైక్రాన్ కన్నా తక్కువున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించామన్నారు. ఈ కమిటీలో తనతో పాటు మున్సిపల్ మేనేజరు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ ఇంజినీరు ఉంటారన్నారు. సచివాలయ పరిధిలో అడ్మిన్ సెక్రెటరీ, ప్లానింగ్ సెక్రెటరీ, శానిటరీ సెక్రెటరీ, మహిళా పోలీసు ఉంటారన్నారు. కమిటీ మెంబర్లు వారి పరిధిలో పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి ప్రతి రోజు నివేదికను ఎగ్జిక్యూటివ్ అథారిటీకి అందజేస్తారని తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఫ్లెక్సీ తయారీదారులు, రీటైల్ వ్యాపారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నామన్నారు.

క్రిమినల్ కేసుల పరిష్కారానికి సహకరించండి


సమావేశానికి హాజరైన పోలీసులు


మాట్లాడుతున్న జడ్జి రాఘవేంద్ర

పుత్తూరు రూరల్: పుత్తూరు సబ్‌కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి పోలీసులు, న్యాయవాదులు కృషి చేయాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సి. రాఘవేంద్ర సూచించారు. శనివారం పుత్తూరు కోర్టులో పోలీసులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ప్రధానంగా రాజీకి లోబడిన క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులను రాజీ చేయాలని సూచించారు. నగదుతో పాటు విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు మానసిక ఆందోళనలకు దూరం కావాలంటే రాజీ మార్గం శ్రేయస్కరమని కక్షిదారులకు అవగాహన కల్పించాలని వివరించారు. తద్వారా పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గోపాలకృష్ణ, సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు వెంకటమోహన్, భాస్కర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ధామోదర్‌రెడ్డి. న్యాయవాదులు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

శ్రీకాళహస్తి: పట్టణంలోని 13, 33, 34, 35వ వార్డుల పరిధిలో శనివారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైఎస్సార్ సీపీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నాయకులు ప్రచారం చేశారు. నాయకులు జలదంకి మదన్‌మోహన్‌రెడ్డి, ఆర్కాడు శంకర్, మునిరామయ్య, రమేష్, వెంకటసుబ్బారెడ్డి, బాబు, నా రాయణ, నాగేంద్రరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి గౌరి, సూరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


బుక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం: ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రభుత్వం లక్ష్యమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. ఆయన శనివారం సాయంత్రం కొండలచెరువు సచివాలయ పరిధిలోని జోగిళ ఇళ్లు, కల్యాణపురం, పద్మావతిపురంలో గడప గడప కూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్య లు తెలుసుకున్నారు. వారు పొందిన లబ్ధిని వివరించారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సారకాయలు, సర్పంచులు భూపాల్‌రెడ్డి, మునెమ్మ, ఎంపీడీవో గుణశేఖర్, తహసీల్దార్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక శ్రద్ధ


పౌష్టికాహార కిట్లు అందిస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవిరాజు

శ్రీరంగరాజపురం: టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి నివారణకు వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవిరాజు తెలిపారు. మండలంలోని ఆరిమాకులపల్లె పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతు ప్రజారోగ్య వ్యవస్థను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోందని తెలిపారు. కుష్టు, టీబీ, ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో వ్యాధిగ్రస్తుల వివరాలను సేకరించి, వారికి కావలిసిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం టీబీ వ్యాధిగ్రస్తులకు, పౌష్టికాహారంతో కూడిన కిట్లు అందించారు.

జవహర్‌రెడ్డికి సాదర వీడ్కోలు

రేణిగుంట: రెండు రోజుల జిల్లా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరుగుపయనమైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి శనివారం రాత్రి అధికారులు రేణిగుంట విమానాశ్రయంలో సాదర వీడ్కోలు పలికారు. కలెక్టర్ వెంకట రమణారెడ్డి, జేసీ బాలాజీ, ఆర్డీవోలు కనకనర సా రెడ్డి, కిరణ్ కుమార్, తహసీల్దార్ ఉదయ్ సంతో ష్ ఎయిర్‌పోర్ట్ అధికారులు వీడ్కోలు పలికారు.

దాడిపై కేసు నమోదు

ఏర్పేడు: పెన్నగడం ఎస్సీ కాలనీ సమీపంలో దంపతులపై జరిగిన దాడిపై ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీహరి తెలిపారు. కాలనీకి చెందిన ఏకాంబరం శుక్రవారం భార్య సుశీలతో ద్విచక్ర వాహనంలో వెళుతుండగా, అదే కాలనీకి చెందిన బాలముని, సాగర్, యతిశంకర్, శ్రీధర్, కిరణ్‌కుమార్ దాడి చేశారన్నారు.

లోకేష్ పాదయాత్రతో ఒరిగేదేమీ లేదు


జోడో యాత్రలో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

కార్వేటినగరం: కుప్పంలో తెలుగుదేశం నేత లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రలో కుప్పం ప్రజలు కనుమరుగయ్యారని, ఇతర రాష్ట్రాల నుంచి తరలించిన జనమే కనిపిస్తున్నారని కేంద్ర మాజీ మంత్రి, మాజీ ఎంపీ చింతామోహన్ అన్నారు. శనివారం ఉదయం వెదురుకుప్పం మండల నల్లవెంగనపల్లెలో జోడో యాత్రను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్రతో వల్ల ప్రజలకు ఒరిగేదేమి లేదని స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు కొడుకు లోకేష్‌ను సీఎం చేసేందుకు తహతహ లాడుతున్నాడని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాలన ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిందని ఆదాని దేశ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేశాడని ఆరోపించారు. మోదీ చేతకాని పాలనతో దేశంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని పేర్కొన్నారు. వెదురుకుప్పం మండలం నల్లవెంగనపల్లె, శ్రీరంగరాజపురం మండలం కొత్తపల్లిమిట్ట, కార్వేటినగరం మండలం పాదిరికుప్పం, కార్వేటినగరం గ్రామాల్లో జోడో యాత్రను చేపట్టారు. పీసీసీమెంబర్ పోటుగారి భాస్కర్, సర్పంచ్ లలిత, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మిరప సాగులో సస్యరక్షణ తప్పనిసరి


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి

- జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి

కార్వేటినగరం: మిరప సాగులో రైతులు సస్యరక్షణ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మిరప సాగు–చీడ పీడల నివారణపై శనివారం మండల వ్యవసాయ కార్యాలయం ఆవరణలో వ్యవసాయాధికారి హేమలత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, తామర పురుగులు ఆశించిన మిరప ఆకులపై బొబ్బలు ఏర్పడి అంచులు పైకి ముడుచుకుపోతాయని, వాటిని రీజెంట్ లేదా ఇకడాక్లోప్రిడ్‌ను 40 నుంచి 50 గ్రామలను ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. అలాగే నల్లి ఆశించిన మొక్కలు గిడసబారి, కాడలు సాగి, ఆకులు తిరగబడి పడవ ఆకారంలో కనిపిస్తాయని, దీని నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లీటరు నీరు లేదా స్పైరోమెసిఫిన్ మిల్లీలీటర్ కలిపి పిచికారీ చేయాలన్నారు. తెల్ల దోమలు, పేనుబంక, కొమ్మ ఎండు, కాయకుళ్లు తెగులు ఆశించిన మిరప పంట సస్యరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను చిత్తూరు జేఏఏటీసీ శాస్త్రవేత రాఘవేంద్ర తెలియజేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన మిరప పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ లత, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఏఈఓలు గాయత్రి, హేమాద్రి, ఆర్బీకే సిబ్బంది, ఉద్యానశాఖ అధికారి లోకేష్, రైతులు పాల్గొన్నారు.

సప్తవాహన వైభవం


పిచ్చాటూరు: సూర్యప్రభపై స్వామివారు


నారాయణవనం: సూర్యప్రభ వాహనంపై కల్యాణ వెంకన్న..

నారాయణవనం: సూర్యజయంతిని పురస్కరించుకుని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి శనివారం సప్త వాహనాలను అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 6.30 గంటలకు సూర్యప్రభపై, తదుపరి వరుసగా చిన్న శేషవాహనం,పెద్దశేష వాహనం హంస, కల్పవృక్ష, తిరుచ్చి వాహనంపై విహరించారు. రాత్రి 7 గంటలకు చంద్రప్రభపై విహరి స్తూ భక్తుల నుంచి నీరాజనాలు అందుకున్నారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేదనారాయణుని సన్నిధిలో..

పిచ్చాటూరు: నాగలాపురం శ్రీవేదవల్లీ సమేత వేద నారాయణ స్వామి ఆలయంలో శనివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేద నారాయణ స్వామి మూలమూర్తులు, ఉత్సవ మూర్తులను అభిషేకించి విశేషంగా అలంకరించారు. ఉదయం మత్స్యావతార మూర్తి శ్రీవేదనారాయణ స్వామి సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం హంస, తిరుచ్చి, కల్పవృక్ష, పెద్దశేష, హంస వాహన సేవలు నిర్వహించారు. రాత్రి చంద్రప్రభ వాహనంపై తిరువీధి ఉత్సవం నిర్వహించారు.